# పర్యాటక రంగం అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి



మొయిన్‌లో

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

సోమవారం | 28 సెప్టెంబరు, 2026 | పేజీలు :06

# రైతుల సంక్షేమం కోసం ప్రజాప్రభుత్వం కృషి

### ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు

**ప్రజాపక్షం/సుల్తానాబాద్/ ఎలిగేడు :** రైతుల సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం నిరంతరము కృషి చేస్తుందని ఎస్సారెస్పీ నీరందించి పంటలను కాపాడే బాధ్యత తనదని రాష్ట్ర ప్రభుత్వ విప్ పెద్దపెల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు అన్నారు. ఆదివారంఎలిగేడు మండల కేంద్రంలోని మధుర ఫంక్షన్ హాల్లో ఎలిగేడు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు సమ రాజేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో 137 వ సర్వసభ్య సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిధిగా ప్రభుత్వ విప్ విజయ రమణారావు పాల్గొని నూతనంగా ఎన్నికైన పాలకవర్గ సభ్యులను ప్రత్యేకంగా అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయరమణ రావు కేసీఆర్ కుటుంబానికే వేల కోట్ల ఆస్తులు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. అలాగే ధరణి పేరుతో పదేళ్లలో భూదోపిడీ జరిగిందని ఆరోపించారు. అలాగే ధరణి వల్ల కేసీఆర్ కుటుంబానికే మేలు జరిగిందని పేదల భూములు గల్లంతయ్యాయని అన్నారు.22Aపై రాద్ధాంతం చేసిన బీఆర్ఎస్ నేతల ఆస్తులు బయటపడుతుంటే ఎందుకు మాట్లాడటం లేదని అన్నారు.బినామీ పేర్లతో కేసీఆర్ కుటుంబానికి ఇంకా ఎన్ని వేల కోట్ల ఆస్తులు ఉన్నాయో తెలియని పరిస్థితి ఉందని అన్నారు. అలాగే 22A పరిధిలో ఉన్నది 3 లక్షల 76 వేల ఎకరాలు మాత్రమే అని కోటి ఎకరాలంటూ హరీష్‌రావు తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు.కాళేశ్వరం నీళ్లు ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చుక్క కూడా రాలేదని కాళేశ్వరం నీరు వచ్చినట్లు నిరూపిస్తే ముక్కు నేలకు రాస్తానని సవాల్ చేశారు.సూపర్ ఎల్‌నినో ప్రభావం ఉన్నందున వర్షాలపై ప్రభావం ఉంటుందని.ఖరీఫ్‌లో అవసరాల మేరకు రెండు తడులకు



ఎస్సారెస్పీ నీరు అందించి పంటలను కాపాడతామని హామీ ఇచ్చారు. రైతులు ఆరుతడి పంటలపై దృష్టి పెట్టాలని ఈ సందర్భంగా అన్నారు.అనంతరం ఎలిగేడు మండల కేంద్రంలో శ్రీ.కొండా లక్ష్మ ణ్ బాపూజీ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ రమేష్,సింగిల్ విండో చైర్మన్లు డైరెక్టర్లు మరియు పలు గ్రామాల సర్పంచ్లు, ఉపసర్పంచ్లు ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు,రైతులు,తదితరులు పాల్గొన్నారు.

# కొండా లక్ష్మ ణ్ బాపూజీ జయంతి



**ప్రజాపక్షం /రాయికల్ :** రాయికల్ పట్టణం లోని పద్మశాలి సేవా సంఘం, యువజన సంఘం ఆధ్వర్యంలో ఆదివారం కొండా లక్ష్మ ణ్ బాపూజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే సంజయ్ కుమార్, మున్సిపల్ చైర్మన్ కటకం రవీందర్ మాట్లాడుతూ దేశంలో గాంధీ తర్వాత కొండా లక్ష్మ ణ్‌ను బాపూజీ అని పిలుస్తారని, స్వాతంత్ర్య ఉద్యమంలో, తెలంగాణ తొలి, మలి దశ ఉద్యమాల్లో పాల్గొన్న గొప్ప వ్యక్తి కొండా లక్ష్మ ణ్ బాపూజీ అన్నారు. తొలి దశ ఉద్యమంలో భాగంగా మంత్రి పదవిని తృణప్రాయంగా వదిలిన విలువలు కలగిన రాజకీయ నాయకుడని కొనియాడరు. ఈ కార్యకమంలో పద్మశాలి సేవా సంఘం, యువజన సంఘం అధ్యక్షులు బోగ రాజేశం, సామల్ల సతీష్, మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హన్మండ్లు, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, నాయకులు, సంఘ సభ్యులు, అష్టమ వాడ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

### శాశ్వత వెటర్నరీ డాక్టర్ లేక

# పశు రైతులకు తప్పని ఇబ్బందులు

### ఖాళీగా డాక్టర్, అసిస్టెంట్ సర్జన్ పోస్ట్

**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం:** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని ప్రభుత్వ వెటర్నరీ ఆసుపత్రి పూర్తిస్థాయి సిబ్బంది లేక ఇన్చార్జీలతోనే కొనసాగుతోంది. శాశ్వత వెటర్నరీ డాక్టర్ లేకపోవడంతో పశువులకు వైద్యం చేయించుకునేందుకు వచ్చే రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ప్రస్తుతం ఇబ్రహీంపట్నం వెటర్నరీ ఆసుపత్రికి గోదూరు వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్‌ను ఇన్చార్జిగా నియమించారు. దీంతో ఇబ్రహీంపట్నంతో పాటు గోదూరు ప్రాంతంలోని పశువులకు వైద్య సేవలు అందించాల్సిన బాధ్యత ఒక్కరిపైనే పడుతోంది. ఒకేసారి రెండు ప్రాంతాల్లో అత్యవసరంగా పశువులకు వైద్య సేవలు అవసరమైనప్పుడు ఇన్చార్జి వైద్యుడికి ఇబ్బందులు తప్పడం లేదని పశు రైతులు పేర్కొంటున్నారు. గతంలో శ్రీనివాస్‌రెడ్డి వెటర్నరీ డాక్టర్‌గా ఇబ్రహీంపట్నంలో విధులు నిర్వహించేవారు. ఆయన బదిలీ అయిన అనంతరం సుమారు ఏడాది కాలంగా శాశ్వత డాక్టర్ లేక ఇన్చార్జి సిబ్బందితోనే వైద్య సేవలు కొనసాగుతున్నాయని రైతులు చెబుతున్నారు.

వెటర్నరీ హాస్పిటల్ లో ఆఫీస్ సబార్డినేటర్ ఒకరు ఉండగా కోరుట్ల వెటర్నరీ అసిస్టెంట్ నయీద్ ఇన్చార్జిగా ఇబ్రహీంపట్నం వెటర్నరీకి వస్తు వైద్య సేవలు అందిస్తున్నారు. అంత దూరం నుండి ప్రతిరోజు రావాలంటే పశువులకు ఎమర్జెన్సీ తలెత్తినప్పుడు ఇబ్బందులు ఎదురవుతున్నాయని పశువు రైతులు వాపోతున్నారు. కాగా వెటర్నరీ డాక్టర్ పోస్టుతో పాటు అసిస్టెంట్ సర్జ న్ పోస్టు కూడా ఖాళీగా ఉండటంతో ఆసుపత్రి నిర్వహణపై ప్రభావం పడుతోందని పశు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**ప్రహరీ ఉన్నా గేటు లేక ఇబ్బందులు:** వెటర్నరీ ఆసుపత్రి ప్రాంగణానికి ప్రహరీ ఉన్నప్పటికీ ఒకవైపు గేటు లేకపోవడంతో రాత్రి వేళల్లో గుర్తుతెలియని వ్యక్తులు, మందుబాబులు ఆసుపత్రి ప్రాంగణాన్ని అడ్డాగా ఉపయోగిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. దీంతో ఆసుపత్రి పరిసరాల్లో అసౌకర్యకర వాతావరణం నెలకొంటోందని స్థానికులు చెబుతున్నారు.ప్రభుత్వం, సంబంధిత ఉన్నతాధికారులు వెంటనే స్పందించి ఇబ్రహీంపట్నం వెటర్నరీ ఆసుపత్రికి శాశ్వత వెటర్నరీ డాక్టర్‌ను నియమించడంతో పాటు ఖాళీగా ఉన్న ఇతర పోస్టులను భర్తీ చేయాలని పశు రైతులు కోరుతున్నారు. అలాగే ఆసుపత్రి ప్రహరీకి అవసరమైన గేటును ఏర్పాటు చేసి, రాత్రివేళల్లో అనధికార వ్యక్తుల ప్రవేశాన్ని అరికట్టాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.



# సీతారామాంజనేయ ఆలయ కమిటీ అధ్యక్షులుగా కృష్ణారెడ్డి

**ప్రజాపక్షం/శంకరపట్నం:** మండల పరిధిలోని కాచాపూర్ గ్రామంలో ఆదివారం శ్రీ సీతారామాంజనేయ ఆలయ అభివృద్ధి కమిటీ నూతన కార్యవర్గ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది.ఈ ఎన్నికలో ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులుగా గ్రామ ఉప సర్పంచ్ లింగంపల్లి కృష్ణారెడ్డిని రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆయన సేవలను గుర్తించి గ్రామస్తులు, భక్తులు మళ్లీ ఎన్నుకున్నట్లు తెలిపారు. ఉపాధ్యక్షులుగా బ్రాహ్మండపల్లి రమేష్, ప్రధాన కార్యదర్శిగా గట్టు నాగరాజు, కార్యదర్శిగా చాడ ప్రకాష్ రెడ్డి, కోశాధికారిగా బుర్ర శ్రీధర్ గౌడ్, కార్యవర్గ సభ్యులుగా ఇనకొండ తిరుపతిరెడ్డి, ఇరుమాండ్ల లక్ష్మారెడ్డి, నాంపల్లి శ్రీధర్, లింగంపల్లి రఘురామ్ రెడ్డి, అబ్బు హనుమంత రెడ్డి, చిలువేరు మల్లేష్, గుజ్జుల సంతోష్ రెడ్డి,లను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు కృష్ణారెడ్డితో పాటు కమిటీ సభ్యులకు గ్రామస్తులు, భక్తులు శుభాకాంక్షలు తెలిపారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు లయ అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, భక్తులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## పరీక్ష కేంద్రాన్ని సందర్శించిన మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్

**ప్రజాపక్షం/జమ్మికుంట:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని నిరక్షరాస్యులకు నూటికి నూరు శాతం చదువు అందించాలని నిర్వహించే పరీక్ష కేంద్రాన్ని మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరిని చదివిస్తూ వారికి వయస్సుతో సంబంధం లేకుండా అక్షరాస్యులుగా మార్చడానికి ఇది ఒక గొప్ప అవకాశమని ఇందుకుగాను జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో 3770 మందిని గుర్తించగా అందులో ఆదివారం 2842 మందికి పరీక్ష నిర్వహించడం గొప్ప శుభ సూచకమని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరికీ విద్యను అందించి ఇప్పుడున్న ఆధునిక సమాజంలో జీవించడానికి చదువు చాలా అవసరం అని అన్నారు. ఈ కార్యక్రమంలో దిడ్డి రాము, మెప్మా సిబ్బంది జ్యోతి, మంజుల, విజయ, దేవేంద్ర, పలువురు ఆర్పీలు, ఇన్విజిలేటర్లు పాల్గొన్నారు.

## మార్కెట్ యార్డ్ సరిపోక రైతులకు అవస్థలు

**ప్రజాపక్షం/మల్లాపూర్ :** మల్లాపూర్ మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ చిన్నగా ఉన్నందున స్థలం సరిపోక రైతులు సీజన్లో ధాన్యాన్ని రోడ్లపై పోసి ఎన్నో అవస్థలు పడుతున్నారని రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి మహమ్మద్ రఫీ అన్నారు.ఈ మేరకు ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ మార్కెట్ యార్డు మధ్యలో ఉన్న చెట్లను తొలగించి గుంతలుగా ఉన్న స్థలాన్ని మొరంతో నింపి చదును చేస్తే రైతులకు ఉపయోగపడుతుందని, గోదాం వెనుక భాగం శుభ్రం చేస్తే రైతులు ధాన్యాన్ని ఆరబెట్టుకోవచ్చని, మార్కెట్ యార్డుల్లో కోట్లాది రూపాయలు ఉన్న ప్రధాన గేటు ఏర్పాటు చేయకపోవడం విచారకరమన్నారు. ఇప్పటి వరకైనా అధికారులు స్పందించి రైతులు పడుతున్న ఇబ్బందులు తొలగిస్తారని ఆశిస్తున్నామని రఫీ అన్నారు.

## చదువే అణగారిన వర్గాలకు గుర్తింపు

**ప్రజాపక్షం/గోదావరిఖని :** తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సూరపల్లి నందను హైదరాబాద్‌లోని వారి నివాసంలో కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షులు, న్యాయవాది పెండ్యాల మహేష్ ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఎంత ఉన్నత స్థానంలో ఉన్నా మూలాలను మరిచిపోకూడదని, సమానత్వంతో జీవించాలని, చదువే అణగారిన వర్గాలకు గుర్తింపు తెస్తుందని ఈ సందర్భంగా న్యాయమూర్తి సూచించారని మహేష్ తెలిపారు. ఆయన వెంట ఈఎఫ్ఎల్‌యు యూనివర్సిటీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బల్లపాటి జయరాం, బీసీ సంఘం నాయకులు గుంజపడుగు మనోహర్ ఉన్నారు.

## ఊటూరు ప్యాక్స్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దుతాం



**ప్రజాపక్షం/మానకొండూర్:** మండలంలోని ఊటూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సర్వసభ్య సమావేశం ఆదివారం సంఘం పరిధిలోని రంగపేట గ్రామంలో ఆదివారం జరిగింది. నూతనంగా చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన జరిగిన తొలి సమావేశానికి సభ్యులు భారీగా హాజరయ్యారు. మొదట సొసైటీ వార్షిక నివేదిక, ఎజెండా అంశాలను సంఘం సీఈవో మిట్టపల్లి రవీందర్ సంఘం సభ్యులకు చదివి వినిపించారు. ఈ సందర్భంగా చైర్మన్ ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గత పాలకవర్గంలో జరిగిన అవకతవకలను ఎండగట్టారు. నేను బాధ్యతలు స్వీకరించే నాటికి సొసైటీ తీవ్ర నష్టాల్లో ఉందని, గత పాలకవర్గం నిర్వాకం వల్ల సొసైటీ ఆర్థికంగా చితికిపోయిందని లెక్కల్లో అవకతవకలు, ఇష్టారాజ్యంగా వ్యవహారాలు నడిచాయని రైతులకు సొసైటీపై నమ్మకం పోయేలా చేశారని ఆరోపించారు. గతానికి భిన్నంగా మా పాలకవర్గం పారదర్శకంగా పని చేస్తుందని రైతుల సొమ్ము రైతులకే చెందాలని అన్నారు. ప్రతి పైసాకు లెక్క ఉంటుందని రైతులకు సకాలంలో పంట రుణాలు, ఎరువులు అందిస్తామని రానున్న సీజన్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులకు న్యాయం చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు పెంచాల కిషన్ రావు, లక్ష్మీపూర్ సర్పంచ్ ఎద్ది సత్యనారాయణ, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ రామిడి తిరుమల్ రెడ్డి, మాజీ డైరెక్టర్ రేమిడి శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్లు, సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

## యోగాపై 'ఐఓసీఎల్' ఉద్యోగులకు అవగాహన



**ప్రజాపక్షం/అంతర్గాం:** పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండల పరిధిలోని కుందనపల్లి వద్ద గల ఇంధన నిల్వల కేంద్రం ఐఓసీఎల్ డిపోలో ఉద్యోగులు, కార్మికులకు యోగాపై అవగాహన కల్పించారు. అక్షర యోగా వెల్నెస్ సెంటర్‌కు చెందిన యోగా గురువు రాజ్యలక్ష్మి యోగా సాధనతో కలిగే ప్రయోజనాలను ఉద్యోగులకు, కార్మికులకు వివరించారు. రోజు వారి జీవితంలో సులభతరంగా వేయగలిగిన పలు ఆసనాలు వేసి ఉద్యోగులతో సాధన చేయించారు. అనంతరం రాజ్యలక్ష్మి మాట్లాడుతూ యోగా సాధనతో శారీరక దృఢత్వంతోపాటు మానసిక ఆరోగ్యం పెంపొందుతుందని పేర్కొన్నారు. కొన్ని రకాల జబ్బులు మందులతో నయం కానివి కూడ యోగాతో సాధ్యమౌతుందని తెలిపారు. సంస్థ భద్రత, అభివృద్ధి అనేది ఉద్యోగుల ఆరోగ్యంతో ముడిపడి ఉంటుందని ఉద్యోగులు, కార్మికులు తమ సంపూర్ణ ఆరోగ్యం కోసం ప్రతిరోజు కొంత సమయాన్ని యోగా కోసం వెచ్చించి ఆసనాలు వేయాలని సూచించారు. డిపో మేనేజర్ రవిరాజా ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సేఫ్టీ ఆఫీసర్ రోహిత్ చెన్నా, డిపో అధికారులు, ఉద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యలపై సమగ్ర అధ్యయనం చేయాలి



**ప్రజాపక్షం/గోదావరిఖని :** రాష్ట్రంలో పత్రికా రంగం, ఆ రంగంపై ఆధారపడి పనిచేస్తున్న జర్నలిస్టుల స్థితిగతులపై ప్రభుత్వం అధ్యయనం చేయించాలని వారికి మెరుగైన సౌకర్యాలు కల్పించే దిశగా చర్యలు తీసుకోవాలని వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా (డబ్ల్యూజేఐ) రాష్ట్ర ఉపాధ్యక్షుడు తాడూరు కరుణాకర్ కోరారు. పెద్దపల్లి జిల్లా రామగుండం, అంతర్గాం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రెస్ క్లబ్ లను యూనియన్ రాష్ట్ర కార్యదర్శి శివనాద్రి ప్రమోద్ కుమార్ తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కరుణాకర్ మాట్లాడుతూ గ్రామీణ జర్నలిస్టుల స్థితిగతులను ప్రభుత్వం పరిశీలించి, వారి సంక్షేమానికి సంబంధించిన చర్యలు సత్వరం తీసుకోవాల్సిన అవసరముందన్నారు. పాత్రికేయ వృత్తిలో పెరిగిన పోటీ తత్వం, యాజమాన్యాల ఒత్తిళ్ల జర్నలిస్టు వృత్తిని కత్తిమీద సాములా మార్చి వేశాయన్నారు. అటు ప్రభుత్వానికి ఇటు ప్రజలకు మధ్య వారధిలా పని చేస్తున్న జర్నలిస్టులు యాజమాన్యాల నుండి వేతనాలు లేక, ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందక వెట్టి చాకిరి వ్యవస్థలో మగ్గిపోవాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో పనిచేస్తున్న జర్నలిస్టుల్లో నూటికి 90 శాతం దారిద్ర్య రేఖకు దిగువన ఉన్నవారే కావడంతో వారి సంక్షేమం కోసం ఒక సమగ్ర చట్టాన్ని తీసుకురావాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ప్రభుత్వాలు మారుతున్నప్పుడల్లా విధానాలు మారుతుండడంతో, జర్నలిస్టులకు సంబంధించి నివేషన స్థలాల జీవోలు, జీవిత బీమాకు సంబంధించిన ఉత్తర్వులు ఊసుకు లేకుండా పోతున్నాయన్నారు. తమ హక్కుల సాధన కోసం రాష్ట్రంలోని జర్నలిస్టులు ఐక్యంగా ముందుకు రావాల్సిన తరుణం ఏర్పడిందన్నారు. అంతర్గాం, రామగుండం ప్రెస్ క్లబ్ ల అధ్యక్షుడు పంజాల రాధాస్వామిగౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అంతర్గాం సర్పంచి అంబోతు రవికుమార్ నాయక్, గోలివాడ సర్పంచి కొలిపాక చంద్రారెడ్డి, సత్తయ్య గౌడ్, కిరణ్ కుమార్ గౌడ్, సతీష్ కుమార్, సత్తయ్య గౌడ్, గోద సతీష్ కుమార్, కాసర్ల శంకర్, నంది సంతోష్ లు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



**ప్రజాపక్షం / జమ్మికుంట :** దేశ ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం పురస్కరించుకొని సేవ సంకల్ప్ అభియాన్‌లో భాగంగా ఆదివారం జమ్మికుంట పట్టణ రూరల్ ఇల్లంతకుంట, వీణవంక బిజేపి బిజెవైఎం ఆధ్వర్యంలో వినాయక గార్డెన్‌లో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో బిజేపి జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం, బిజేవైఎం జిల్లా అధ్యక్షుడు సంగ నరేష్, ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజేందర్, స్టేట్ కౌన్సిల్ మెంబర్ పుప్పాల రఘు, జమ్మికుంట పట్టణ అధ్యక్షులు కొల్యాని రాజు, సీనియర్ నాయకులు శీలం శ్రీనివాస్, టంగుటూరి రాజ్‌కుమార్, బచ్చు శివ కుమార్, సిహెచ్ నరసింహరాజు, రాచపల్లి ప్రశాంత్, కైలాకోటి గణేశ్, మహేశ్, సురేశ్, మహేందర్, ఇల్లందకుంట మండల అధ్యక్షులు బైరెడ్డి వెంకటరమణ రెడ్డి, గుత్తికొండ రాంబాబు, ప్రభాకర్, పవన్, జమ్మికుంట రూరల్ మండల అధ్యక్షులు దొంతరవేన రమేశ్, సంపెల్లి సంపత్ రావు, ఆకుషాపూర్ గ్రామ సర్పంచ్ కవిడే కుమార్, ఈశ్వర్ బాలచందర్, హరీశ్ కొమ్ము అశోక్ శ్రీధర్, పల్లపు రవి, స్వరూప బిజెవైఎం నాయకులు పంజాల అనిల్, ఆవుల తిరుపతి, తూర్పాటి శంకర్, గండు హరికృష్ణ, సురేందర్ రెడ్డి, గోపిసాయి, మని, ఆదిత్యన ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

**ప్రజాపక్షం/ జమ్మికుంట :** స్వాతంత్ర్య సమరయోధుడిగా, తెలంగాణ ఉద్యమకారుడిగా ప్రజల హక్కుల కోసం నిరంతరం పోరాడిన మహనీయుడు తెలంగాణ సాధన కోసం పదవులను సైతం త్యాగం చేసిన మహనీయుడు మలిదశ తెలంగాణ ఉద్యమానికి మార్గదర్శిగా నిలిచిన నాయకుడు కొండా లక్ష్మణ్ బాపూజీ వేడుకలను ఆదివారం జమ్మికుంట గాంధీచౌక్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్, కౌన్సిలర్ చుంచు రమాదేవి, దిడ్డి రాము, మాజీ జడ్పిటీసీ అరుకల వీరేశలింగం, బొద్దుల రవీందర్, ఉడుత రమేశ్, పద్మశాలి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## శిశుమందిర్‌లో ఘనంగా పౌర్ణమి యజ్ఞం

**ప్రజాపక్షం/ కొత్తపల్లి :** శ్రీ సరస్వతి శిశుమందిర్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో భాద్రపద పౌర్ణమి సందర్భంగా పౌర్ణమి యజ్ఞాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ప్రత్యేక యజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించగా బ్రాహ్మణులు అభిషేక్ ఆధ్వర్యంలో యజ్ఞ కార్యక్రమం సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. పాఠశాల కార్యదర్శి కోల అన్నారెడ్డి, ఎలగందుల శ్రీనివాస్, పులాల శ్యామ్ తదితరులు యజ్ఞంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ యజ్ఞం ద్వారా విద్యార్థుల్లో భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, ఆధ్యాత్మిక విలువలతో పాటు ధార్మిక చింతనపట్ల అవగాహన పెంపొందించడమే లక్ష్యమని పాఠశాల ప్రధానాచార్యులు మోర రణధీర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గట్టు శ్రీనివాస్, కొత్తూరి ముకుందం, గట్టు రాంప్రసాద్, నడిపెల్లి దీన్ దయాళ్ రావు, అప్పిడి వకులాదేవి, ఎలగందుల సత్యనారాయణ, దాసరి శ్రీనివాస్ తాటి రాజేశ్వర్ రావు, ఆచార్యులు విద్యార్థులు పాల్గొన్నారు.

## బాపూజీ ఆశయాలే మనకు స్ఫూర్తి

**ప్రజాపక్షం/గోదావరిఖని :** కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు నిజమైన నివాళి అని రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి అన్నారు. ఆదివారం నగరపాలక సంస్థ కార్యాలయంలో బాపూజీ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తొలి, మలిదశ తెలంగాణ ఉద్యమంలో ఆయన కీలక పాత్ర పోషించారంటూ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య, డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి, కార్పొరేటర్లు, పద్మశాలి సంఘం నాయకులు పాల్గొన్నారు.

# మహిళా సంఘాల సభ్యులకు అక్షరాస్యత పరీక్షలు

**ప్రజాపక్షం/గొల్లపల్లి :** స్వశక్తి సంఘాల్లోని నిరక్షరాస్యులైన మహిళలను సంపూర్ణ అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు కేంద్ర ప్రభుత్వం అండర్ స్టాండింగ్ లైఫ్ లాంగ్ లెర్నింగ్ ఫర్ ఆల్ ఇన్ సొసైటీ (ఉల్లాస్) కార్యక్రమాన్ని ప్రారంభించింది.ఇందులో భాగంగా రాష్ట్రంలో ఏ ఒక్క మహిళ నిరక్షరాస్యురాలిగా ఉండకూడదనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం అమ్మకు అక్షరమాల పేరిట మహిళలకు విద్యను అందించేందుకు శ్రీకారం చుట్టింది .మహిళలందరూ విద్యావంతులై ,స్వయం సమృద్ధి సాధించాలనే ,ఉన్నత ఆశయంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఉల్లాస్ (అండర్ స్టాండింగ్ లైఫ్ లాంగ్ లెర్నింగ్ ఫర్ ఆల్ ఇన్ సొసైటీ )నవ్ భారత్ సాక్షరత కార్యక్రమంలో భాగంగా సెర్ప్ ఆధ్వర్యంలో ఆదివారం జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో గ్రామ సమైక్య సంఘాల లోని నిరక్షరాస్యులైన మహిళలను గుర్తించి వారికి ప్రత్యేకంగా ఉల్లాస్ పథకం కింద అక్షరాస్యత పరీక్షలను నిర్వహించారు. మండలంలోని ఆయా గ్రామాల్లో నిర్వహించిన పరీక్ష కేంద్రాలను గ్రామ సర్పంచ్ లు పరిశీలించారు .గ్రామాల్లోని



పలు పరీక్ష కేంద్రాలను మండల విద్యాధికారి చెరుకు రాజన్న ,సెర్ప్ ఇంచార్జి ఏపిఎం శ్రీనివాస్ సందర్శించారు.పరీక్షలు జరుగుతున్న తీరును ,మహిళల హాజరును వారు నిశితంగా పరిశీలించారు .ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ గ్రామ సమాఖ్య సంఘాల (వివో )ఆధ్వర్యంలో మండలంలోని వివిధ గ్రామాల్లో నిరక్షరాష్యులైన మహిళలను ముందుగా గుర్తించి ,వారికి ఈ పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు.మహిళల్లో అక్షరాస్యత శాతాన్ని పెంచి ,వారిని స్వయం సమృద్ధులుగా మార్చడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమన్నారు .మహిళలు అక్షరాస్యులు కావడం ద్వారా కుటుంబంతో పాటు సమాజం కూడా అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు .ప్రభుత్వం అందిస్తున్న ఈ సువర్ణ అవకాశాన్ని మహిళలందరూ సద్వినియోగం చేసుకొని వంద శాతం అక్షరాస్యత సాధించాలని పిలుపునిచ్చారు.అనంతరం పలువురు సర్పంచ్ లు మాట్లాడుతూ మహిళలకు అమ్మకు అక్షరమాల కార్యక్రమం ద్వారా చదువు నేర్పించడం అభినందనీయమన్నారు.చదువు అనేది కేవలం అక్షరాలకే పరిమితం కాదని ,మహిళల జీవితాల్లో వెలుగులు నింపే ఒక అస్త్రమని పేర్కొన్నారు .అక్షరాస్యతతో మహిళలు తమ రోజువారి జీవితంలో ఎదురయ్యే అనేక సమస్యలను సులభంగా పరిష్కరించుకోగలరని , ఈ విద్యాభ్యాసం వారి భవిష్యత్తుకు ఎంతో ఉపయోగపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.చదువుకు వయస్సుతో సంబంధం లేదని అక్షరాస్యతతోనే గ్రామ భివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి చెరుకు రాజన్న,ఏఎంసీ చైర్మన్ బీమా సంతోష్ ,ఆయా గ్రామాల సర్పంచ్ లు,ఉప సర్పంచ్ లు,ఇన్ చార్జి ఏపిఎం శ్రీనివాస్ ,సీసీలు గంగాధర్, మహేష్, మల్లేశం ,ఆయా గ్రామాల వివోఏ లు,మహిళా సంఘాల సభ్యులు,మహిళలు,తదితరులు పాల్గొన్నారు .

## మండల అధ్యక్షుడిగా గుర్రం రమేష్ గౌడ్



**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** సుల్తానాబాద్ మండల వార్డు సభ్యుల ఫోరం మండల అధ్యక్షుడిగా గుర్రం రమేష్ గౌడ్ ఉపాధ్యక్షుడిగా కల్లేపల్లి దేవేందర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.సుల్తానాబాద్ మండల వార్డు సభ్యుల సంఘం నూతన కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా ఇన్ చార్జి తపట్ల మోహన్, నియోజకవర్గ ఇన్చార్జి తీగల అశోక్ ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికల్లో అధ్యక్షుడిగా గుర్రం రమేష్గౌడ్, ఉపాధ్యక్షుడిగా కల్లేపల్లి దేవేందర్,జనరల్ సెక్రటరీగా తిప్పారపు లక్ష్మణ్, జాయింట్ సెక్రటరీగా మేకల శ్రీకాంత్ ఎన్నికయ్యారు.నూతన కమిటీ సభ్యులను పలువురు అభినందించారు.

## పర్యాటక దినోత్సవ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ



**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం :** ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా జగిత్యాల జిల్లా పర్యాటక,యువజన,క్రీడల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాసరచన,ఉపన్యాస పోటీల్లో జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని పిఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు బి.మయూరి 10వ తరగతి, కె.జయంత్ 9వ తరగతి విద్యార్థులు విజేతలుగా నిలిచారు. ఈ సందర్భంగా ఆదివారం రాయికల్ పట్టణంలో త్రికూటాలయం చెన్నకేశవనాథ ఆలయంలో ఎమ్మెల్యే సంజయ్ కుమార్,అదనపు కలెక్టర్ రాజాగౌడ్ తదితరుల చేతుల మీదుగా మెడల్స్,ప్రశంసాపత్రాలు అందుకున్నారు.గైడ్ టీచర్ కటుకం కవితను,విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు మ్యాకల రాజన్న,ఉపాధ్యాయ బృందంను వారు అభినందించారు.

## పిఆర్‌టియు టిఎస్ నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ తెలంగాణ స్టేట్ సుల్తానాబాద్ మండల శాఖ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శనివారం సుల్తానాబాద్ పట్టణంలోని మండల ప్రజా పరిషత్ బాలుర పాఠశాలలో మండల శాఖ సర్వసభ్య సమావేశాన్ని రెండు వేల ఇరవై ఆరు రెండు వేల ఇరవై ఎనిమిది సంవత్సరానికి సంబంధించి నూతన కార్యవర్గ ఎన్నికల ప్రక్రియను నిర్వహించారు. సభ్యుల ఏకాభిప్రాయంతో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.మండల శాఖ అధ్యక్షుడిగా ఎన్ రెడ్డి మహేశ్వర్, ప్రధాన కార్యదర్శిగా గాదె కోటేశ్వర్‌రావు, అసోసియేట్ అధ్యక్షుడిగా పి.ఎల్లయ్య, మహిళా అసోసియేట్ అధ్యక్షురాలిగా ఎన్.ఆశాలత,ఉపాధ్యక్షుడిగా శివశరణం, మహిళా ఉపాధ్యక్షురాలిగా శెట్టి ప్రసన్నరాణి, కార్యదర్శిగా ఉమాశంకర్, మహిళా కార్యదర్శిగా సమత ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఎన్నికల అధికారిగా ఎలిగేడు మండల శాఖ అధ్యక్షుడు మిట్టపల్లి యుగంధర్ వ్యవహరించి ఎన్నికల ప్రక్రియను నిర్వహించారు. కార్యవర్గ ఎన్నిక అనంతరం సభ్యులు నూతన బాధ్యులను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని, ఉపాధ్యాయుల హక్కుల పరిరక్షణకు సంఘం తరపున నిరంతరం పోరాడాలని సూ చించారు.ఈ సమావేశంలో రాష్ట్ర బాధ్యులు పెద్దపల్లి ల చ్చయ్య, పిట్టల రవీందర్, జిల్లా బాధ్యులు దూడం సురేష్, రాజేంద్రప్రసాద్, వెంకట మాధవరావు, పల్లెర్ల సు రేందర్ తో పాటు పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించరా?

**ప్రజాపక్షం/జగిత్యాల :** ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం బాధ్యులు ఆవేదన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను గుర్తు చేస్తూ.. వాటిని అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో నిర్వహించిన జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమానికి హాజరైన సందర్భంగా జిల్లా అధ్యక్షులు బోయినపల్లి శ్రీధర్ రావు పాల్గొన్నారు.. ఈ నేపథ్యంలో హాజరైన రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి యాదగిరి,రాష్ట్ర గౌరవ అధ్యక్షులు శేఖర్ రావు ట్రెజరర్ జైసింహ సలహాదారులు సత్యనారాయణలు మాట్లాడుతూ,గతంలో ఏ ప్రభుత్వం కూడా ఉపాధ్యాయులను ఈ స్థాయిలో లెక్కలు అడగలేదని అన్నారు.ఈ సందర్భంగా జిల్లా నాయకులు మాట్లాడుతూ ఆన్‌లైన్‌లో ఆడిట్ నివేదికలను అప్‌లోడ్ చేయాలని ఆదేశాలు ఇవ్వడం వల్ల ఉపాధ్యాయులపై అదనపు భారం పడుతోందని పేర్కొన్నారు. ఉపాధ్యాయుల అసలు బాధ్యత విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమేనని,అనవసరమైన లెక్కలు,ఆన్‌లైన్ ప్రక్రియలతో వారిని ఇబ్బందులకు గురిచేయడం సరికాదన్నారు.ఉపాధ్యాయులకు హెల్త్ కార్డులు మంజూరు చేయాలని,అర్హులైన వారికి డబుల్ బెడ్‌రూం ఇళ్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. మేనిఫెస్టోలో పొందుపరిచిన అంశాలను కాగితాలకే పరిమితం చేయకుండా క్షేత్రస్థాయిలో అమలు చేయాలని కోరారు.ప్రభుత్వ ఉపాధ్యాయులతో పాటు ప్రైవేటు విద్యాసంస్థల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సేవలను కూడా ప్రభుత్వం గుర్తించాలని అన్నా రు. విద్యారంగానికి సేవలందిస్తున్న వారిని ప్రభు త్వ, ప్రైవేటు అనే తేడా లేకుండా ప్రోత్సహించాల్సిన అ వసరం ఉందన్నారు. ఉపాధ్యాయుల సమస్యలను తక్షణమే పరిష్కరించి, ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం బాధ్యులు ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు భోగ రవి,జిల్లాఅధ్యక్షులు శ్రీధర్ రావు,సెక్రటరీ బండి మహాదేవ్ టౌన్ ప్రెసిడెంట్ జగన్ మోహన్ రెడ్డి,సెక్రెటరీ ఎస్ఎన్ రాజు, ట్రెజరర్ రవీందర్ రెడ్డి,కోట ఇన్స్టిట్యూట్ చై ర్మన్ అంజిరెడ్డి,ఢిల్లీ డిఫెన్స్ అకాడమీ చైర్మన్ సతీష్ రెడ్డి, చీఫ్ అడ్వైజర్ రామారావు, భారీ, వివిధ పాఠశాల ఉత్తమ ఉపాధ్యాయులు పొందిన వారు పాల్గొన్నారు.

## ఉల్లాస్‌తో మహిళలు అక్షరాస్యులు కావాలి

**ప్రజాపక్షం/మెట్‌పల్లి :** జిల్లాలోని ఐదు మున్సిపాలిటీల్లో మెప్మా ఆధ్వర్యంలో ఉల్లాస్ కార్యక్రమంలో భాగంగా అర్బన్ స్వయం సహాయక సంఘాల (ఎస్‌హెచ్‌జీ) సభ్యులకు అసైన్‌మెంట్ పరీక్ష నిర్వహించారు. ఇందులో భాగంగా మెట్‌పల్లి మున్సిపాలిటీలోనూ ఎస్‌హెచ్‌జీ సభ్యులు పరీక్షకు హాజరయ్యారు.ఈ సందర్భంగా మెట్‌పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి మాట్లాడుతూ ప్రతి ఎస్‌హెచ్‌జీ సభ్యురాలు చదవడం, రాయడం నేర్చుకోవడంతో పాటు వేలిముద్రకు బదులుగా సంతకం చేసే స్థాయికి ఎదగాలని అన్నారు. ప్రతి ఒక్కరూ ఉల్లాస్ కార్యక్రమంలో చేరి అక్షరాస్యులుగా మారాలని సూచించారు.మహిళలు చదువుకుంటే కుటు ంబం మొత్తం అక్షరాస్యత వైపు అడుగులు వేస్తుందని అ న్నారు. ఇంటికి వెలుగుగా నిలిచే మహిళలు చదువు నే ర్చుకుంటే ఇంటిల్లిపాదిలో విద్యపై ఆసక్తి పెరుగుతుంద ని పేర్కొన్నారు. మహిళల సాధికారతకు అక్షరాస్యత ఎ ంతో కీలకమని చైర్‌పర్సన్ లింబాద్రి అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ కౌన్సిలర్లు, పాల్గొన్నారు.

## అండగా నిలిచిన టెన్త్ క్లాస్ మిత్రులు

**ప్రజాపక్షం/ఎండపల్లి :** ఎండపల్లి మండలం గొడిశెలపేట గ్రామానికి చెందిన తంగెళ్లపల్లి చక్రపాణి కుటుంబానికి ఆయనతో చదువుకున్న టెన్త్ క్లాస్ మిత్రులు ఆర్థిక సహాయాన్ని అందజేసి అండగా నిలిచారు.ఇటీవల చక్రపాణి అనారోగ్యంతో మరణించాడు. దివంగతుడైన చక్రపాణికి ఇద్దరు కూతుర్లు ఉండగా ఆ కుటుంబానికి మానవతా దృక్పథంతో సహాయం చేయాలని చక్రపాణితో ఎండపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 198384 బ్యాచ్ టెన్త్ చదివిన తోటి స్నేహితులు సంకల్పించారు.ఈ క్రమంలో అతని మిత్రులైన టెన్త్ క్లాస్ మిత్రులందరికీ సహాయం చేయడానికి ముందుకు వచ్చారు.గంధం రాజయ్య ,పుప్పాల శ్రీనివాసరావు,సింహరాజు రాధా కిషన్,వైద్య వెంకటేశ్వర్లు,గండ్ర రాజేందర్ రావు,సింగిరెడ్డి శ్రీనివాసరెడ్డి, తోడేటి మల్లేశం,లక్ష్మణ్ కుమార్, బద్దెనపల్లి లచ్చన్న,గుర్రం జనార్ధన్ ,బద్రి రవీందర్,గుంత సదాశివ్,గుంత శ్రీనివాస్,తోడేటి మురళి, సింహరాజు శ్రీనివాస్, గుర్రం శంకరయ్య, జైన రాజు,సాన మారుతి, నందయ్య, గుర్రం నంది రెడ్డి, దేవి రాజ మల్లయ్య తో పాటు మొత్తం 21 మిత్రులు తమ వంతుగా ఆర్థిక సహాయాన్ని అందజేయగా రూ.50 వేలు ప్రోగయింది. దీంతో అట్టి సొమ్మును చక్రపాణి భార్య, అతని కుమార్తెలకు ఆదివారం ఆ గ్రామానికి వెళ్లి తోడేటి మురళి, వైద్య వెంకటేశ్వర్లు,గుర్రం నంది రెడ్డి,గండ్ర రాజేందర్ రావు,సింహరాజు శ్రీనివాస్,టెన్త్ క్లాసు మిత్రబృందం సభ్యులు అందజేశారు.సందర్భంగా చక్రపాణి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## వరంగల్ ఎయిర్‌పోర్టుకు కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టాలి

**ప్రజాపక్షం/గొల్లపల్లి :** వరంగల్‌లో ఏర్పాటు చేయనున్న నూతన ఎయిర్‌పోర్టుకు స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ మలి దశ ఉద్యమానికి స్ఫూర్తినిచ్చిన మహనీయుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టాలని పద్మశాలి సంఘం నాయకులు చౌటపల్లి తిరుపతి డిమాండ్ చేశారు.1942లో జరిగిన క్విట్ ఇండియా ఉద్యమంలో బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడి జైలు జీవితం గడిపిన బాపూజీ, నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా,తెలంగాణ విముక్తి కోసం అలుపెరగని పోరాటం చేశారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన మంత్రి పదవిని సైతం తృణప్రాయంగా త్యాగం చేసిన గొప్ప త్యాగశీలి కొండా లక్ష్మణ్ బాపూజీ అని కొనియాడారు.బాపూజీ ఆశయాలు, త్యాగాలు భవిష్యత్ త రాలకు స్ఫూర్తిగా నిలిచేలా ఆయన పేరును వరంగల్ ఎయిర్‌పోర్టుకు పెట్టడం సముచిత గౌరవంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

## బిజెవైఎం జిల్లా ఉపాధ్యక్షుడిగా నాగరాజు

**ప్రజాపక్షం/మల్లాపూర్ :** బీజేవైఎం జగిత్యాల జిల్లా ఉపాధ్యక్షుడిగా మల్లాపూర్ మండలానికి చెందిన పందిరి నాగరాజు ఆదివారం ఎన్నికయ్యారు. ఈ మేరకు ఆదివారం బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు నియామక ఉత్తర్వులు జారీ చేశారు.తనపై నమ్మకం ఉంచి జిల్లా ఉపాధ్యక్షుడి బాధ్యతలు అప్పగించిన ఎంపీ ధర్మపురి అరవింద్, రాష్ట్ర అధ్యక్షులు రామ్ చందర్రావుకు నాగరాజు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ తనకు అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తారని తెలిపారు. కాగా నాగరాజు నియామకం పట్ల పలువురు బిజెపి నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

## అక్షరాస్యత పెంపే లక్ష్యంగా ఉల్లాస్ పరీక్ష

**ప్రజాపక్షం/రాయికల్ :** వయోజనుల్లో అక్షరాస్యతను పెంపొందించి, చదవడం, రాయడం, ప్రాథమిక సంఖ్యా పరిజ్ఞానాన్ని అందించడంతో పాటు రోజువారీ జీవితంలో వాటిని వినియోగించుకునేలా చేయడమే ఉల్లాస్ పరీక్ష ముఖ్య ఉద్దేశమని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా రాయికల్ మండల కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ మనోహర్ గౌడ్, చైర్మన్ కట్కం రవీందర్ ఆధ్వర్యంలో ఉల్లాస్ పరీక్ష నిర్వహించారు. పరీక్షకు 180 మంది హాజరై పరీక్ష రాసినట్లు మెప్మా టీఎంసీ రాధా తెలిపారు.అక్షరాస్యతతో పాటు ఆర్థిక,డిజిటల్, జీవన నైపుణ్యాలపై అవగాహన కల్పించడం ద్వారా వయోజనుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించడమే ఉల్లాస్ కార్యక్రమం లక్ష్యమన్నారు.ఈ కార్యక్రమంలో మెప్మా ఆర్పీ లు,మహిళా సంఘాల సభ్యులు, సిబ్బ ంది, పాల్గొన్నారు.

## నేడు మండల స్థాయి ప్రత్యేక సమావేశం

ఎంపిడిఓ లవకుమార్

**ప్రజాపక్షం/ముధోల్ :** శాసనసభ్యులు రామారావు పటేల్ అధ్యక్షతన ముధోల్ మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో మధ్యాహ్నం 2.30 గంటలకు నేడు (సోమవారం) మండల స్థాయి ప్రత్యేక సమావేశం జరగనున్నట్లు ఎంపిడిఓ లవకుమార్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఇట్టి సమావేశంలో మండలంలోని వివిధ శాఖల అధికారులు పాల్గొనున్నారని తెలిపారు.వివిధ గ్రామాల సర్పంచ్ లు,ప్రజాప్రతినిధులు పాల్గొని గ్రామాల్లో ఉన్న సమస్యలను ఇట్టి సమావేశంలో తెలిపి పరిష్కార మార్గానికి ముందడుగు వేయొచ్చన్నారు.ప్రజాప్రతినిధులే కాకుండా ప్రజలు సైతం ఈ సమావేశంలో పాల్గొని తమ సమస్యలు ఏమైనా ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు.

## ఎస్సి డిపార్ట్మెంట్ జిల్లా ఉపాధ్యక్షుడిగా ఉత్తమ్ భలేరావ్

**ప్రజాపక్షం /తానూర్ :** నిర్మల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ ఉపాధ్యక్షుడిగా నియమితులైన ఉత్తమ్ భలేరావ్ ను, ఆదివారం భోసి గ్రామంలో వీడీసీ సభ్యులు,గ్రామ పెద్దలు,ప్రజలు ఘనంగా సన్మానించి,శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా ఉత్తమ్ భలేరావు మాట్లాడుతూ శ్రీ వరసిద్ధి కర్ర వినాయకుని దివ్య ఆశీస్సులతో తనకు ఈ బాధ్యతలు దక్కాయన్నారు.మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి నాయకత్వంలో పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని ప్రజాసేవ ద్వారా నిలబెట్టుకుంటానన్నారు.తనకు అవకాశం కల్పించిన కాంగ్రెస్ పార్టీకు ధన్యవాదాలు తెలిపారు. ఉత్తం బాలేరావ్ ను గుర్తించి పదవి ఇవ్వడం అభినందనీయమని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు.

## విడిసిల ఆగడాలు అరికట్టేలా జిల్లా అధికారులు చొరవ చూపాలి

రెండవ సారి సాంఘిక బహిష్కరణ చేయటం అమానుషం




**ప్రజాపక్షం/నిజామాబాద్ :** తాళ్లరాంపూర్‌లో గౌడ, ఎస్సీ కులస్తులను సాంఘిక బహిష్కరణ చేయడం సరికాదని, వీడీసీలా ఆగడాలు అరికట్టేలా జిల్లా అధికారులు చొరవ చూపాలని గౌడ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రాజాగౌడ్, కోశాధికారి లక్ష్మణ్ అన్నారు. నగరంలోని ప్రెస్‌క్లబ్ లో గౌడ సంఘం ఆధ్వర్యంలో తాళ్లరాంపూర్ బాధితులకు మద్దతుగా విలేకరుల సమావేశంలో రాజాగౌడ్ మాట్లాడారు.ఏర్గట్ల మండలం తాళ్లరాంపూర్ లో వీడీసీ ఆగడాలు శృతి మించుతున్నాయన్నారు. 32 మంది గౌడ కులస్తులను కావలని ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. 10 మంది ఎస్సీ కులస్తులను కూడా బహిష్కరణ చేయడం చూస్తుంటే వీడీసీలు ఇంతకు దిగజారారో అర్థమవుతుందన్నారు. వీడీసీలకు ఎలాంటి చట్టబద్ధత లేకున్నప్పటికీ చట్టాన్ని చేతులకు తీసుకుని ప్రజలను ఇబ్బందులు పెడుతున్నారన్నారు. ఇలాంటి వీడీసీలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నామన్నారు. భవిష్యత్తులో ఇలాంటివి జరగకుండా రేపు అన్ని మండలాల్లో తహసీల్దార్లకు వినతిపత్రాలు ఇస్తామన్నారు. విలేకరుల సమావేశంలో శ్యాంసుందర్‌గౌడ్, పరశురాంగౌడ్,నర్సాగౌడ్, చంద్రంగౌడ్, రామగౌడ్, రాజాగౌడ్ పాల్గొన్నారు.

## కారు ఉంటే వృద్ధాప్య పింఛన్‌కు అనర్హత ?




**ప్రజాపక్షం/ఆర్మూర్ :** వృద్ధాప్య పింఛన్‌పై ఆధారపడి జీవిస్తున్న పేద, వృద్ధులు వితంతువులు ఆందోళన నెలకొంది.ఇంటి అవసరాల కోసం లేదా కుటుంబ సభ్యుల వినియోగం కోసం కారు ఉన్న కారణంగా వృద్ధాప్య పింఛన్‌కు అనర్హులుగా గుర్తిస్తున్నారనే పలువురు వృద్ధులు వికలాంగులు, వితంతువులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తెల్ల ప్లేట్ కార్లు ఉండటం మాత్రమే తమ ఆర్థిక స్తోమతకు కొలమానం కాదని, కుటుంబ అవసరాల కోసం ఇతరుల సాయంతో వాహనం వినియోగిస్తున్న సందర్భాలు కూడా ఉన్నాయని చెబుతున్నారు. పింఛన్‌పై ఆధారపడి జీవిస్తున్న వృద్ధులు, వితంతువుల పరిస్థితి క్షేత్రస్థాయిలో పరిశీలించి వాస్తవ ఆర్థిక పరిస్థితిని పరిగణలోకి తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. వృద్ధాప్యంలో తమకు అండగా నిలిచే పింఛన్‌ను కేవలం తెల్ల ప్లేట్ వాహనం ఉన్నదనే కారణంతో నిలిపివేయకుండా అర్హతలను మానవతా దృక్పథంతో పరిశీలించాలని వృద్ధులు వితంతువులు విజ్ఞప్తి చేస్తున్నారు. వృద్ధుల ఆవేదనను ప్రభుత్వం పరిగణలోకి తీసుకుని అర్హులైన ప్రతి వృద్ధునికి వితంతువుకి పింఛన్ అందేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో కళ్లకు కాయలు కాసేలా ఎదురు చూసిన ఆ ప్రభుత్వంలో పింఛను అందుకోలేకపోయామని కనీసం ప్రజాపాలన ప్రభుత్వంలో పింఛన్లు వస్తున్నాయని ఎదురుచూస్తున్న సమయంలో ఈ కొర్రెలు ఏంటని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## అమ్మ అక్షర మహిళల సభ్యులకు పరీక్షా

**ప్రజాపక్షం/బోథ్ :** అమ్మకు అక్షరమాలలో బాగంగా బోథ్ మండలం కరత్వాడ యం. పి.పి.యస్. పాఠశాలలో మహిళసమాఖ్య సభ్యులకు పరీక్ష నిర్వహించడం జరిగింది.ఇందులోభాగంగాడి.ఆర్.డి.ఏ.రమాకాంత ,ఐ.పి.డి.పి.మేడం పరీక్షకేంద్రానికి వచ్చిపరిశీలించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ దుర్గ విశ్వేశ్వర్ రావు ఐ.కె.పి.సిబ్బంది గంగాధర్ భాస్కర్,తదితరులు పాల్గొన్నారు.



# వంతెన కోసం దశాబ్దాల నిరీక్షణ

వాగు దాటాలంటే గిరిజన ప్రాణాలు అరచేతిలోనే

**ప్రజా పక్షం /ఖానాపూర్ :** ఖానాపూర్ నియోజకవర్గం పెంబి మండలంలో వంతెన లేక ఏడు గ్రామాల ప్రజలకు శాపంగా మారింది. రవి కొత్తగూడెం, వస్పెల్లి, దొందరి, యాపల్‌గూడ, రాంనగర్, సత్తుగూడ, నాయక్ పుగూడ, చాకిరేవు గ్రామాలకు రాకపోకలు సాగించేందుకు సరైన రహదారి, శాశ్వత వంతెన లేకపోవడంతో ప్రజలు నిత్యం ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని ప్రయాణించాల్సిన దుస్థితి నెలకొంది.వాగు పరివాహక ప్రాంతంలో వాగు దాటేందుకు తెప్పలే ఆధారంగా మారడంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**తెప్పలే దిక్కు.. :** ఈ ఏడు గ్రామాల ప్రజలకు పెంబి మండల కేంద్రంతో పాటు ఖానాపూర్ పట్టణానికి రాకపోకలు సాగించాలంటే కడం వాగు దాటాల్సిందే. సరైన రోడ్డు మార్గం లేకపోవడంతో నదిపై తెప్పల ద్వారా ప్రయాణిస్తున్నారు. ఒకే తెప్పపై మహిళలు, వృద్ధులు, చిన్నారులతో పాటు బైక్‌లు, నిత్యావసర సరుకులు, వ్యవసాయ ఉత్పత్తులను సైతం తరలిస్తున్నారు. వాగులో నీటి ప్రవాహం పెరిగిన సమయంలో పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారుతోంది.తెప్ప ప్రయాణంలో ఏమాత్రం అదుపు తప్పినా పెద్ద ప్రమాదం జరిగే అవకాశం ఉందని గ్రామస్తులు చెబుతున్నారు. ముఖ్యంగా వర్షాకాలంలో వాగులో నీటి ప్రవాహం ఉధృతంగా ఉన్నప్పుడు తెప్పలపై ప్రయాణం చేయడం మరింత ప్రమాదకరంగా మారుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**విద్యార్థుల చదువులకు ఆటంకం :** వంతెన లేకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఏడు గ్రామాలకు చెందిన విద్యార్థులు పాఠశాలలు, కళాశాలలకు వెళ్లేందుకు వాగు ని దాటాల్సి వస్తోంది. వర్షాకాలంలో నీటి ప్రవాహం పెరిగితే తల్లిదండ్రులు పిల్లలను బయటకు పంపేందుకు భయపడుతున్న పరిస్థితి నెలకొంది.

**రైతులకు తప్పని ఇబ్బందులు :** ఈ ప్రాంత ప్రజల జీవనాధారం ప్రధానంగా వ్యవసాయంపైనే ఆధారపడి ఉంది. రైతులు తమ పంటలను మార్కెట్‌కు తరలించాలన్నా, వ్యవసాయానికి అవసరమైన విత్తనాలు, ఎరువులు, ఇతర సామగ్రిని తీసుకురావాలన్నా వాగు ని దాటాల్సిందే. రహదారి సౌకర్యం లేకపోవడంతో రవాణా ఖర్చులు పెరగడంతో పాటు రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

**వైద్యం కోసం వెళ్లాలన్నా.. ఇదే మార్గం :** అనారోగ్యానికి గురైనవారిని ఆసుపత్రికి తరలించాల్సి వచ్చినప్పుడు పరిస్థితి మరింత దారుణంగా ఉంటోందని గ్రామస్తులు చెబుతున్నారు. అత్యవసర వైద్యం అవసరమైన సమయంలో కూడా వాగుని దాటేందుకు తెప్పపైనే ఆధారపడాల్సి వస్తోంది. గర్భిణులు, వృద్ధులు, చిన్నారులు వాగుని దాటడం ఆందోళన కలిగిస్తోందని అంటున్నారు. ఎన్నికల సమయంలో హామీలు.. ఆ తర్వాత మౌనం : శాశ్వత వంతెన నిర్మాణం కోసం ఎన్నో ఏళ్లుగా అధికారులను, ప్రజాప్రతినిధులను కోరుతున్నామని గ్రామస్తులు చెబుతున్నారు. ప్రతి ఎన్నికల సమయంలో నాయకులు గ్రామాలకు వచ్చి వంతెన నిర్మిస్తామని హామీలు ఇస్తున్నారని, ఎన్నికలు ముగిసిన తర్వాత ఆ హామీలను పట్టించుకోవడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



శాశ్వత వంతెన నిర్మించాలి : ఇప్పటికైనా జిల్లా కలెక్టర్,ఐటీడీఏ అధికారులు స్పందించి రవి కొత్తగూడెం యాపల్‌గూడ మధ్య శాశ్వత వంతెన నిర్మాణానికి తక్షణమే చర్యలు చేపట్టాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

## రైతువేదికలో పనిచేయని ఫ్యాన్లు రైతుల ఇబ్బందులు

**ప్రజాపక్షం/నేరడిగొండ:** నేరడిగొండ రైతు వేదికలో ఫ్యాన్లు పనిచేయకపోవడంతో సమావేశాలకు వచ్చే రైతులు తీవ్ర ఉక్కపోతతో సతమతమవుతున్నారు. అధికారులు తమ కోసం కూలర్లు ఏర్పాటు చేసుకుని రైతులను పట్టించుకోవడం లేదని వాపోతున్నారు.ఫ్యాన్లకు మరమ్మతులు చేపట్టి సౌకర్యాలు కల్పించాలని రైతులు కోరుతున్నారు.

## జాతీయ తైక్వాండో న్యాయ నిర్ణేతలుగా నలుగురు ఆదిలాబాద్ క్రీడాకారులు

**ప్రజాపక్షం/మావల:** గద్వాలలో జరిగిన జాతీయ తైక్వాండో శిక్షణలో ప్రతిభ చూపి ఆదిలాబాద్ జిల్లాకు చెందిన రేణుక దివ్య, బయ్యి దుర్గా, దేగ స్వాతిక్, అన్నారపు వీరేష్, జాతీయ స్థాయి న్యాయ నిర్ణేతలుగా ఎంపికయ్యారు. అంతర్జాతీయ రెఫరీ తిరుమల జైపాల్ వారికి శిక్షణ అందించారు. క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో రాణించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని తైకాండో సంఘాల ప్రతినిధులు, క్లబ్ మాస్టర్ వీరేష్ పేర్కొన్నారు.

## తలమడుగు జడ్పిహెచ్ఎస్‌లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**ప్రజాపక్షం/మావల:** తలమడుగు జడ్పీ ఉన్నత పాఠశాల 199495 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఉత్సాహంగా జరిగింది. పాతికేళ్ల తర్వాత కలుసుకున్న విద్యార్థులు బాల్య జ్ఞాపకాలను పంచుకున్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన పూర్వ ఉపాధ్యాయులు లింగారెడ్డి, సంపత్, సురేష్‌చంద్ర, శ్రీనివాస్, ఉషారెడ్డిలను శాలువాలతో ఘనంగా సన్మానించారు.

## కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ సెల్ మండల అధ్యక్షుడిగా ఖలీం

**ప్రజాపక్షం/భీమ్‌గల్ :** కాంగ్రెస్ పార్టీ డీసీసీ అధ్యక్షులు నాగేష్‌రెడ్డి నియోజకవర్గ ముత్యాల సునీల్‌కుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెల లక్ష్మణ్ అధ్యక్షతన మండల మైనార్టీ విభాగాన్ని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షునిగా ఖలీం పురాణీపేట్‌ను ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా హకీమ్, నదీమ్, షారూక్, గౌస్, యూసుఫ్, అబ్దుల్ ఖలీక్‌తో పాటు కార్యదర్శులుగా సలీం అక్బర్ అవేస్ బబ్లు, అజీజ్ జావిద్ హుస్సేన్, కోశాధికారులుగా సయ్యద్ అబ్దుల్ సలీంలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఖలీం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యున్నతి కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు.మున్సిపల్ చైర్పర్సన్ స్వామి, కౌన్సిలర్లు అనంతరావు, జనార్ధన్, గోవర్ధన్, పాల్గొన్నారు.

## ఘనంగా బాపూజీ జయంతి వేడుకలు

**ప్రజాపక్షం/భీమ్‌గల్ :** మండల కేంద్రంలోని పద్మశాలి తర్ఫ అధ్యర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించామన్నారు. కార్యక్రమంలో రమేష్, నరేందర్, గంగాధర్, నాగేంద్రబాబు, అనంతరావు పాల్గొన్నారు.

## గిరిజనులకు పండ్ల పంపిణీ

**ప్రజా పక్షం /ఖానాపూర్ :** శ్రీ రాఘవేంద్ర గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ చైర్మన్ జన్నారం మాజీ జడ్పీటీసీ ఎర్ర చంద్రశేఖర్ పుట్టిన రోజు సందర్భంగా కడెం మండలంలో సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఖానాపూర్ నియోజకవర్గం కడెం మండలంలోని పెద్దూర్ గ్రామపంచాయతీ పరిధిలో గల కొలంగూడ, గోండుగూడ గ్రామాల్లో నివసిస్తున్న గిరిజనులకు పండ్లను పంపిణీ చేశారు.చంద్రశేఖర్ పుట్టినరోజును పురస్కరించుకుని సమాజంలోని పేద, గిరిజన కుటుంబాలకు తన వంతు సహాయం అందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు.రాఘవేంద్ర లిటిల్ హార్ట్స్ యూపీఎస్ స్కూల్, కడెం ప్రిన్సిపాల్ ఎస్. పోషన్న, ఉపాధ్యాయులు,సిబ్బంది పాల్గొన్నారు. గ్రామాల గిరిజనులు,స్థానికులు కార్యక్రమంలో పాల్గొని పండ్ల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి

**ప్రజా పక్షం/లోకేశ్వరం :** లోకేశ్వరం మండలంలోని అబ్దుల్లాపూర్ గ్రామంలోని మార్కండేయ ఆలయంలో స్వాతంత్ర సమరయోధుడు తెలంగాణ ఉద్యమ దిక్సూచి కొండా లక్ష్మణ్ బాపూజీ 111వ జయంతిని ఘనంగా జరుపుకున్నారు.తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జీవితాంతం ఉద్యమం చేశారని,తన పదవిని సైతం త్యాగం చేశా రని, స్వరాష్ట్రం కోసం నిరంతరం కృషి చేశారని సామాజిక న్యాయం,సమానత్వం ప్రజాస్వామ్యం కోసం అహర్నిశలు కృషి చేశారని,నేత న్న కు బలహీన వర్గాలకు ఆయన చేసిన మరిన్ని సేవలను కొనియాడారు.

## కౌటాలలో 700 మంది మహిళలకు ఉల్లాస్ పరీక్షలు



ప్రజాపక్షం / కౌటాల : కౌటాల మండలంలో నిర్వహించిన 'అమ్మకు అక్షరమాల– ఉల్లాస్' రెండో దఫా పరీక్షలకు స్వయం సహాయక సంఘాల మహిళలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. మండలంలోని 20 కేంద్రాల్లో సుమారు 700 మంది సభ్యులు ఉత్సాహంగా పరీక్షలు రాశారు. సిసిలు, వివిఎల పర్యవేక్షణలో పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. ముత్తంపేట, శిరీష గ్రామాల్లోని పరీక్షా కేంద్రాలను జిల్లా కేంద్రం నుంచి వచ్చిన డిపిఎంలు యాదగిరి, ధనరాజ్ సందర్శించి నిర్వహణ తీరును పరిశీలించారు. పరీక్షలు విజయవంతం కావడానికి సహకరించిన సర్పంచులు, సిబ్బంది, మహిళలకు ఎపిఎం వినేష్ రావు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముత్తంపేట సర్పంచ్ రామ్‌టెంకి ఉష, శిరీష సర్పంచ్ గాండ్ల మల్లేష్, సిసిలు, వివిఎలు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి ఉపన్యాస పోటీల్లో జన్నారం విద్యార్థినుల ప్రతిభ

ప్రజాపక్షం / జన్నారం : ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా నిర్వహించిన జిల్లా స్థాయి ఉపన్యాస పోటీల్లో జన్నారం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థినులు ప్రథమ, తృతీయ బహుమతులు సాధించి ప్రతిభ చాటారు. శనివారం మంచిర్యాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో పర్యాటక దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఉపన్యాస పోటీల్లో జన్నారం కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరం ఎంపిసి చదువుతున్న ఆకుల స్పందన ప్రథమ బహుమతి, సేపూరి అలేఖ్య తృతీయ బహుమతి గెలుచుకున్నారు. విజేతలకు మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందజేశారు. విద్యార్థినులు జిల్లా స్థాయిలో రాణించడంపై కళాశాల ప్రిన్సిపాల్ విజిత్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి అంజయ్య, అధ్యాపకులు, సిబ్బంది బాబురావు, సాయి కుమార్, రవీందర్, మోహన్, నాగేశ్వరరావు, దేవేందర్, కర్ణాకర్, కుమారస్వామి, స్వరూప, శశికళ, శివరాం, అభిలాష్, కొమురయ్య, అనిత పాల్గొన్నారు.



## శూన్య కర్బన ఉద్గారాల సాధనతోనే భూగోళానికి రక్షణ

ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ : మానవాళి మనుగడకు జీవ యోగ్యమైన ఏకైక గ్రహం భూమి అని,దానిని కాపాడుకోవడానికి ప్రత్యామ్నాయ ఇంధన వనరులను వినియోగించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని జన విజ్ఞాన వేదిక (జెవివి) నిర్మల్ జిల్లా అధ్యక్షుడు షేక్ రఫీక్ పిలుపునిచ్చారు. జన విజ్ఞాన వేదిక నిర్మల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక టి.ఎన్.జి.ఓ. భవన్ లో శూన్య కర్బన ఉద్గారాలు (నెట్ జీరో ఎమిషన్స్) దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా షేక్ రఫీక్ మాట్లాడుతూ.. ప్రజలు అనాలోచితంగా శిలాజ ఇంధనాలను విరివిగా ఉపయోగించడం వలన కర్బన ఉద్గారాలు విపరీతంగా విడుదలై వాతావరణం, భూమి వేడెక్కుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. దీని ఫలితంగా వాతావరణంలో అనూహ్య మార్పులు ఏర్పడి ఎల్‌నినో వంటి దుష్పరిణామాలు సంభవిస్తున్నాయని చెప్పారు. ఈ పరిస్థితిని అధిగమించడానికి ప్రజలందరూ సౌర (సోలార్), పవన విద్యుత్ వంటి పునరుత్పాదక ఇంధనాలను విరివిగా వినియోగించాలని కోరారు.కార్యక్రమంలో పాల్గొన్న జెవివి రాష్ట్ర కార్యదర్శి గజపల్లి నర్సయ్య మాట్లాడుతూ కొలంబియాలోని శాంతామార్తాలో జరిగిన వాతావరణ మార్పులు, శిలాజ ఇంధనాల వినియోగ నివారణ, జీరో ఎమిషన్ అంతర్జాతీయ సదస్సుకు భారతదేశంతో సహా అత్యధికంగా కర్బన ఉద్గారాలను విడుదల చేసే పలు అభివృద్ధి చెందిన దేశాలు హాజరుకాకపోవడం శోచనీయమన్నారు. అభివృద్ధి చెందిన దేశాలు ఉద్గారాల నివారణకు ప్రత్యేక నిధులు కేటాయించి ప్రపంచ వ్యాప్తంగా పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని డిమాండ్ చేశారు.అలాగే భారత ప్రభుత్వం శిలాజ ఇంధనాల ఉత్పత్తి, శుద్ధికి ఇచ్చే సబ్సిడీలను తగ్గించి సౌర, పవన,టైడల్,జల విద్యుత్ పరికరాల ఉత్పత్తికి, పరిశోధనలకు అధికంగా నిధులు విడుదల చేయాలని కోరారు. ప్రజలు కూడా వ్యక్తిగత పెద్ద వాహనాల కంటే ప్రజా రవాణా వ్యవస్థను, షేరింగ్ వాహనాలను ఉపయోగించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో జెవివి జిల్లా ప్రధాన కార్యదర్శి మలావత్ భిక్షపతి, గౌరవ అధ్యక్షులు కొండా రాములు,నాయకులు అనంత్ విశ్వేశ్వర్,అంకం గంగాధర్, కోశాధికారి వట్టోలి ముత్తన్న,సాంస్కృతిక కార్యదర్శి అంబటి నారాయణ, చెకుముకి కన్వీనర్ గాజర్ల నారాయణ వర్మ,ఉపాధ్యక్షులు రావుల గంగన్న, కార్యదర్శులు ఆముదారి వెంకటరమణ, డి.వెంకటరమణ,రమేష్,తదితరులు పాల్గొన్నారు.



## ఆరోపణలు నిరూపిస్తే దేనికైనా సిద్ధం

ప్రజాపక్షం / బెల్లంపల్లి : తనపై చేసిన అసత్య ఆరోపణలను నిరూపిస్తే ఎలాంటి చర్యలకైనా సిద్ధమని బెల్లంపల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ దావ స్వాతి రమేష్ బాబు స్పష్టం చేశారు. తనపై, తన భర్తపై 6వ వార్డు కౌన్సిలర్ కృష్ణవేణి చేసిన ఆరోపణలను ఆమె తీవ్రంగా ఖండించారు. ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ ఆరోపణలకు సంబంధించి ఆధారాలు చూపడానికి ఇచ్చిన గడువు ముగిసినా ఒక్క రుజువు కూడా చూపలేకపోయారని ఎద్దేవా చేశారు. ఆర్‌పి తొలగింపు వ్యవహారం పూర్తిగా మెప్మా విభాగానికి సంబంధించిందని, అధికారుల విచారణ అనంతరమే చర్యలు తీసుకున్నారని తెలిపారు. ఇందులో తమ ప్రమేయం ఏమీ లేదన్నారు. రాజకీయంగా ఎదుర్కొనే సత్తా లేకనే బిఆర్ఎస్ నాయకులు, కౌన్సిలర్లు నిరాధార ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. పార్టీలోకి రావాలని బెదిరించినట్లు చేసిన ఆరోపణలను మరో 24 గంటల్లోగా నిరూపించాలని, లేకుంటే న్యాయపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. పనికిమాలిన ఆరోపణలు మానుకుని వార్డు సమస్యలపై దృష్టి పెట్టాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు దామెర విజయ శ్రీనివాస్, నిజాం, ప్రణీత శ్రీనివాస్, హారిక కృష్ణ, పద్మ రాజలింగు, వంశీ, కల్పన గౌస్ పాల్గొన్నారు.



## బాపూజీ ఆశయాల సాధనకు కృషి చేయాలి

ప్రజాపక్షం / వాంకిడి : బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం నిరంతరం పోరాడిన కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వాంకిడి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుర్నూలే మేంగాజీ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గుర్నూలే మేంగాజీ మాట్లాడుతూ సమాజంలోని అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం బాపూజీ చేసిన సేవలు, పోరాటాలు చిరస్మరణీయమని కొనియాడారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన ఆయన జీవన విధానం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల వైస్ ప్రెసిడెంట్ సెల్వట్కార్ పెంటు, టౌన్ ప్రెసిడెంట్ ధన్వాల్కర్ కమలేష్ బంటి, కొడప మారుతి, ఎస్‌సి సెల్ నాయకుడు చునార్కర్ శివాజీ, జాబురె గణేష్, కోట్రంగె మేంగాజీ, ఉప్రె ధర్మాజీ, మైనార్టీ సెల్ నాయకుడు చాన్ పాషా పాల్గొన్నారు.

## శ్రవణ్ కుటుంబాన్ని ఆదుకుంటాం

### ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు

ప్రజాపక్షం / పెంచికల్‌పేట్ : రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన నల్లగొండ శ్రవణ్ కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటామని సిర్పూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు భరోసా ఇచ్చారు. పెంచికల్‌పేట్ మండలం ఎల్లపల్లి గ్రామానికి చెందిన శ్రవణ్ ఐదు రోజుల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి మృతి చెందారు. ఆదివారం ఎల్లపల్లి గ్రామంలోని వారి నివాసానికి చేరుకున్న ఎమ్మెల్యే బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. శ్రవణ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చారు. ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకుని, అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## ఘనంగా బాపూజీ 111వ జయంతి వేడుకలు

ప్రజాపక్షం/బోథ్ : బోథ్ పట్టణంలోని పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ జాతిపిత శ్రీ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 111వ జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా బోథ్ పట్టణ పద్మశాలి అధ్యక్షులు మేరుగు భోజన్న మాట్లాడుతూ, తెలంగాణ సమాజం కోసం కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన పోరాటం, త్యాగాలు, సామాజిక సేవలు చిరస్మరణీయమని అన్నారు. ఆయన ఆశయాలను నేటి యువత ఆదర్శంగా తీసుకుని సమాజ అభివృద్ధికి కృషి చేయాలనిపిలుపునిచ్చారుఈ కార్యక్రమంలో బోథ్ సర్పంచ్ కుర్మే అన్నపూర్ణ మహేందర్, ఉప సర్పంచ్ పూర్ణ విజయరెడ్డి, ఆత్మ చైర్మన్ గొర్ల రాజు యాదవ్, బోథ్ మండల అధికార ప్రతినిధి ఆలపాటి అచ్యుత్ రెడ్డి,వార్డు మెంబర్ మెడిచేల్మా ప్రవీణ్,పట్టణ పద్మశాలి సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## చిచ్చుపల్లిలో ఉల్లాస్ పరీక్షలు



ప్రజాపక్షం / వాంకిడి : వాంకిడి మండలంలోని సోనాపూర్ గ్రామపంచాయతీ పరిధి చిచ్చుపల్లి గ్రామంలో ఆదివారం ఉల్లాస్ పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అక్షరాస్యత కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ఈ పరీక్షలకు గ్రామానికి చెందిన పలువురు పరీక్షార్థులు ఉత్సాహంగా హాజరయ్యారు. పరీక్షా కేంద్రాన్ని వాంకిడి ఎంపిడిఒ జ్యోత్స్న పాటిల్ పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ఉల్లాస్ కార్యక్రమాన్ని అమలు చేస్తోందన్నారు. చదవడం, రాయడం, ప్రాథమిక లెక్కలపై పట్టు సాధించడం వల్ల నిత్య జీవితంలో ఎదురయ్యే ఇబ్బందులను అధిగమించవచ్చని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని సంపూర్ణ అక్షరాస్యత సాధించాలని సూచించారు. పరీక్షార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని సిబ్బందికి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సిసిలు జాడే, వేణుగోపాల్, వివిఎ శంకరమ్మ, బొజ్జిరావు, పెట్కార్ కిరణ్ కుమార్, స్థానిక సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అటవీ సంరక్షణపై కళాజాతతో చైతన్యం



ప్రజాపక్షం / జన్నారం : అటవీ సంపద, పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు జన్నారం మండలం కొత్తపేట పరిధిలో నిర్వహించిన కళాజాత ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కొత్తపేట గ్రామ పరిధిలోని కొలాంగూడెం, బంగారుతండా బీట్ ప్రాంతాల్లో కళాజాత బృందం సభ్యులు లింగంపల్లి రాజలింగు, జూల అశోక్ తమ ఆటపాటలతో ప్రజలకు అవగాహన కల్పించారు. అడవుల ప్రాముఖ్యత, ప్రకృతి సమతుల్యత కాపాడటంలో ప్రజల పాత్రను కళారూపాల ద్వారా వివరించారు. అటవీ సంపద రక్షణతో మానవాళికి కలిగే ప్రయోజనాలను తెలియజేస్తూ ప్రజలను ఆలోచింపజేశారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ అధికారి విజయ్ కుమార్, బీట్ అధికారి మక్బూల్, కొత్తపేట సర్పంచ్ దినేష్ పాల్గొన్నారు.

## బాపూజీ ఆశయాలు స్ఫూర్తిదాయకం

ప్రజాపక్షం / వాంకిడి : కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలు నేటి తరానికి ఎంతో స్ఫూర్తిదాయకమని వాంకిడి సర్పంచ్ చునార్కర్ సతీష్ అన్నారు. స్థానిక పద్మశాలి భవన్‌లో కుల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం బాపూజీ 111వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

